ప్రకాశం జిల్లా తేది:22.03.2025

బస్సు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులను పరామర్శించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్ గారు

ప్రమాద కారణాలపై ఆరా... రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ

రహదారి భద్రత సూత్రాలను పాటిస్తూ సురక్షితంగా, క్షేమంగా గమ్యాన్ని చేరుకోవాలి

కృష్ణాజిల్లా, మచిలీపట్నంకు చెందిన విద్యార్థులు 45 మంది బాలురు, 43 బాలికలు మరియు 11 మంది ఉపాధ్యాయులు సైన్స్ ఫెయిర్ నిమిత్తం తేదీ:19.03.2025 న మచిలీపట్నం నుండి మూడు బస్సులలో బయలుదేరినారు. 20 వ తేదీన చెన్నై లో లెదర్ టెక్నాలజీ కాలేజ్ , 21 న తిరుపతిలో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, జూ పార్క్ మరియు పలు ప్రదేశాలను సందర్శించి, సైన్స్ ఫెయిర్ ముగించుకుని తిరుగు ప్రయాణంలో 21 న రాత్రి సుమారు 10 గంటలకు 3 బస్సులలో బయలుదేరిన విద్యార్థిలు AP 16 TC 5700 నెంబర్ కలిగిన బస్సు ప్రకాశం జిల్లా NH 216 జాతీయ రహదారి తెల్లవారుజామున నాగులుప్పలపాడు ఉప్పుగుండూరు మధ్య ఆగిన ఉన్న లారీని ఢీ కొన్నగా బస్సులో ప్రయాణిస్తున్న 12 మంది విద్యార్థులకు స్వల్ప రక్త గాయాలు అయ్యాయి. విద్యార్థులను 108 లో చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్ ఆస్పత్రికి తరలించారు.

ప్రమాదంలో గాయపడి ఒంగోలులోని రిమ్స్ హాస్పిటల్ లో వైద్య చికిత్స పొందుతున్న 12 విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను ప్రకాశం జిల్లా ఎస్పీ గారు స్వయంగా వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసి, ప్రమాదం జరిగిన తీరును, ప్రమాదానికి గల కారణాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటన చోటుచేసుకోవడం దురదృష్టకరమని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఆందోళన చెందవద్దని, మనోధైర్యంతో ఉండాలని, వారికి ధైర్యం నింపి, వీలైనంత త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. ఆసుపత్రిలోని డాక్టర్లు తో మాట్లాడి మెరుగైన ట్రీట్మెంట్ అందించాలని సూచించారు.

అలాగే జిల్లా ఎస్పీ గారు విద్యార్థులతో మాట్లాడి, వారి తల్లిదండ్రుల వివరాలను తెలుసుకొని, వారి ఫోన్ నెంబర్లకు ఎస్పీ గారు తన ఫోన్ ద్వారా కాల్ చేసి మాట్లాడి, వీడియో కాల్ ద్వారా వారి పిల్లలతో మాట్లాడించారు. జరిగిన సంఘటన గురించి తెలియచేసి స్వల్ప గాయాలు తగిలాయని వాళ్ళ తల్లిదండ్రులకు విద్యార్థులు తెలియపరిచారు. జిల్లా ఎస్పీ గారు తల్లిదండ్రులతో కూడా మాట్లాడి స్వల్ప గాయాలు తగిలాయని ఆందోళన చెందవద్దన్నారు. మరొక బస్సులో విద్యార్థులను క్షేమంగా గమ్యస్థానానికి పంపిస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు ఫ్రూట్స్ మరియు అవసరాల నిమిత్తం ఉపాధ్యాయునికి నగదు కూడా అందజేశారు. పోలీసు శాఖ అన్ని విధాలుగా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదానికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు మరల జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని, విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను తూచా తప్పక పాటించాలని, డ్రైవర్లు వేగ పరిమితుల పట్ల జాగ్రత్త వహించి పరిమితమైన వేగంతో వెళ్ళాలని, రహదారి భద్రత సూత్రాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రజలు, యాత్రికులు ప్రతి ఒక్కరూ ప్రయాణ జాగ్రత్తలు పాటించాలని, వాహనాలు నడిపే సమయంలో సహనంతో ఉండి సురక్షితంగా, క్షేమంగా గమ్యాన్ని చేరాలని కోరారు.

జిల్లా ఎస్పీ గారు ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా అజయ్ కుమార్, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఎస్సైలు శ్రీకాంత్ బాబు, అజయ్ బాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

















MINOR O.T




ట్రామా కేర్
ఐ.సి.యు


ట్రామా కేర్
ఐ.సి.యు